25 JUN 2021 ANDHRA JYOTHI

## మాస్టర్‌ప్లాన్ మార్పుపై సమావేశం



ప్రజాపనుల శాఖ అధికారులతో చర్చిస్తున్న మల్లాడి

యానాం, జూన్ 24: యానాం నియోజకవర్గంలో మాస్టర్ ప్లాన్ మార్పునకు సంబంధించి స్టెక్ హోల్డర్ సమావేశం నిర్వహించేందుకు సీఎం రంగసామి అంగీకరించారని మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు. ఈమేరకు పుదుచ్చేరిలో ఉన్న మల్లాడి గురువారం టౌన్‌అండ్ కంట్రీప్లానింగ్, హౌసింగ్, హెఆర్‌ఐ శాఖల కార్యదర్శి మహేష్‌తో సమావేశం అయ్యారు. జూలై మొదటివారంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు యానాం రానున్నరని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న 122ఇళ్ల నిర్మాణాలు గతంలో మంజూరు చేశారని, మొదటి విడతో పాటు స్లమ్‌క్లియరెన్స్‌బోర్డులో పెండింగ్‌లో ఉన్న ఇళ్లకు నిధులు విడదల చేయాలని కోరారు. యానాం ప్రజాపనుల శాఖకు సంబంధించి పెండింగ్‌లో ఉన్నపనులపై సీఈతో సమావేశమయ్యారు. యానాం ఈఈ తదితర అదికారులు పాల్గొన్నారు.

**హోం మంత్రికి కృతజ్ఞతలు:**

664మీటర్ల మున్సిపాల్టీ స్థలాన్ని యానాం వెంకన్న ఆలయానికి బదలాయిస్తు సీఎం, గవర్నర్ అనుమతి ఇచ్చారు. రెండు రోజుల్లో జీవో రానుంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, గవర్నర్ తిమళసైకు, సీఎం రంగసామికి మల్లాడి కృతజ్ఞతలు తెలిపారు.

## గవర్నర్‌కు సత్కారం

యానాం, జూన్ 24: పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ తమిళసైను యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, స్నేహ దంపతులు సత్కరించారు. పుదుచ్చేరిలో ఉన్న ఎమ్మెల్యే అశోక్ రాజ్‌నివాస్‌కు వెళ్లి గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా దంపతులు గవర్నర్‌ను సత్కరించారు. అనంతరం పలు అంశాలపై చర్చించినట్టు తెలిసింది.

## వ్యాక్సిన్ విధుల నుంచి ఇద్దరి తొలగింపు

యానాం, జూన్ 24: ఆంధ్ర ప్రాంతానికి చెందిన వ్యక్తికి వ్యాక్సిన్ వేసిన ఆరోపణపై కె.ఎల్.సౌజన్య, ఎం.ఎన్.ఎం.జె.రామయ్యను వ్యాక్సిన్ విధుల నుంచి తొలగించారు. ఆసుపత్రి డీడీ సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు.

SAKSHI

25 JUN 2021 25 JUN 2021

## యానాం అభివృద్ధికి సహకారం



లెఫ్టినెంట్ గవర్నర్ తమిళిసైతో ఎమ్మెల్యే అశోక్ దంపతులు

యానాం: పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను గురువారం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ దంపతులు రాజ్‌నివాస్‌లో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎల్జీని ఆయన ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గం సమస్యల చర్చించినట్లు, నియోజకాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఎల్జీ హామీ ఇచ్చారని తెలిపారు.

## నిర్ధారించిన ఫీజులే కట్టించుకోండి

యానాం: 2019–20 విద్యా సంవత్సరానికి ఫీజు కమిటీ నిర్ధారించినట్టే ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి కట్టించుకోవాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ పీటీ రుద్రగౌడ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణ్‌ప్రవీణ్‌కు ఆదేశాల ఉత్తర్వులు అందాయి.